# సినారె సాహితీ వైభవం

(జాతీయ సదస్సు సాహిత్యవ్యాసాలు)


ప్రధాన సంపాదకులు

**ఆచార్య సూర్యాధనంజయ్**

సంపాదకులు

**డా. ఎస్. రఘు**

సహాయ సంపాదకులు

మంత్రి శ్రీనివాస్

వడ్కాపురం క్రిష్ణ



**తెలుగు శాఖ**

ఉస్మానియా విశ్వవిద్యాలయం

హైదరాబాద్

2019

CINARE Sahithi Vaibhavam

*(National Seminar*
*Anthology of Literary Essays)*

First Edition: 2019

©Department of Telugu, O.U.

*Chief Editor:*
Prof. Surya Dhananjay

*Editor:*
Dr. S. Raghu

*Asst. Editors:*
Mantri Srinivas
Vadkapuram Krishna

*Cover & Book Design:*
Brahmam Bhavana Grafix
Hyderabad @ 9848254745

*Printed at:*
Rainbow Print Pack
Multi Colour Offset Printers
Ameerpet, Hyderabad.
Ph: 040-2373 1620

*For Copies:*
Telugu Department,
Osmania University
Hyderabad

Rs. 350/-

ISBN: 978-81-931198-1-5

కర్పూర వసంతరాయలు-వైశిష్ట్యం ............................ 9
-ఆచార్య భమిడిపాటి విశ్వనాథ్

సినారె కావ్య వర్ణనలు .............................................. 16
-డా. పి. వారిజారాణి

సినారె గేయనాటికలు.............................................. 32
-డా. ఏలె విజయలక్ష్మి

తొలిదశ సినారె వచన కవిత్వం-పరిశీలన ..................... 44
-ఆచార్య రాచపాళెం చంద్రశేఖర్‌రెడ్డి

విశ్వంభర కావ్యతత్వం .............................................. 62
-డా॥ చింతకింది కాశీం

'మట్టీ మనిషీ ఆకాశం'-సందేశం ................................ 89
-డా॥ తిరుపతి భూక్య

మంటలూ-మానవుడూ: సామాజికత ........................ 102
-ఆచార్య బన్న అయిలయ్య

'కవిత నా చిరునామా'-సినారె కవితా దృక్పథం ............ 112
-డా. ఎన్. రజని

ప్ర'పంచ పదులు'-తాత్త్విక దృక్పథం........................ 128
-డా॥ సాగి కమలాకరశర్మ

సినారె వచన కవిత్వం-సమకాలీనత ........................ 144
-డా.ఎస్. రఘు

సినారె కవిత్వం-ప్రతీకాత్మకత ................................ 162
-డా. వి. త్రివేణి

'కలం సాక్షిగా' కవిత్వం ప్రవచించిన ద్విపదులు ............ 180
-ఆచార్య కె. ఆశాజ్యోతి

5

# 'కవిత నా చిరునామా'-సినారె కవితా దృక్పథం

-డా. ఎన్. రజని

*"కాగితం మీద క్షణాలను చల్లితే*
*కవితలై మొలుస్తాయి!*
*చేజారితే గానీ తెలియదు క్షణం విలువ"*

సి.నారాయణరెడ్డి సాహితీ లోకానికి సుపరిచితం. సినిమా పాటలకో, వచన సాహిత్యానికో మినీ కవితలకో, గజళ్ళకో పరిమితం కాలేదు. పద్మభూషణ, పద్మవిభూషణ్‌లే కాదు "జ్ఞానపీఠం" దాకా ఎదిగింది. జ్ఞానపీఠం పొందినాక కూడా అక్కడితో ఆగిపోలేదు వారి కవితా ప్రస్థానం. తాను మరణించే రోజు కూడా తన కవిత పేపర్లో అచ్చయింది. "ఎంతసేపు చూస్తున్నా ఎగిరే రోజులను అందుకోలేక పోతున్నాను". అంటూ సినారె తన చివరి కవితలో చెప్పాడు. ఆ కవితా ప్రస్థానం చనిపోయే రోజు వరకూ సాగుతూనే ఉంది. నిరంతర సాహితీమూర్తి సినారె. అయితే జ్ఞానపీఠం వచ్చిన ఒక్క "విశ్వంభర" కావ్యమే కాదు వారి కవితా సంపుటులన్నింటిలోనూ ఆయన అద్భుత రచనాశక్తి కనిపిస్తుంది. సినారె అన్ని రచనల్లోని కవితాశక్తిని బయటికి తీయడమే ఈ సెమినార్ ఉద్దేశమని నా భావన. అన్నీ గొప్ప కావ్యాలే అయితే, ఏ ఒక్కదానికో అవార్డు రావడం ఒకానొక సందర్భమే

మూసీ మాసపత్రిక సంపుటి -24 : సంచిక - 12 (25) ISSN 2457-0796 హైదరాబాద్ అక్టోబర్ : 2021

# తెలుగు సాహిత్యం - ధిక్కార స్వరాలు

**డా. ఎన్. రజని,** అసిస్టెంట్ ప్రొఫెసర్, తెలుగుశాఖ, డా.బి.ఆర్.అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ, ఫోన్ : 9010501030







ప్రవేశిక : సమాజం, సాహిత్యం ఒకదానితో ఒకటి కలిసి ప్రయాణం చేస్తాయి. ఒక్కొక్కసారి సమాజం ముందుంటే సాహిత్యం ఆ ప్రభావంతో వస్తుంది. మరొకసారి సాహిత్య ప్రభావం సమాజం మీదపడి, ప్రేరణతో ఉద్యమాలు వస్తాయి. తెలుగు సాహిత్యం సామాజిక మార్పులకు సమాంతరంగా నడుస్తూ ప్రతి తరాన్ని ఉత్తేజితం చేస్తూ తరతరాలకు ఆ సాహిత్యాన్ని అందిస్తూనే ఉంటుంది. తెలుగు సాహిత్యం సామాజికాంశాలను ప్రతిబింబించడమే కాదు. ప్రతి కాలంలో ప్రతి సమయంలో ప్రభుత్వానికి పాలకులకు, ప్రజలకు మధ్యన ఉన్న ప్రతిఘటన, సంఘర్షణ, ధిక్కారాలను కూడా బలంగా ప్రతిబింబించింది. తీవ్రంగా వినిపించింది. ఆ ధిక్కార స్వరాన్ని, కవిత్వాన్ని వెలికి తీయడమే ఈ పరిశోధనా పత్ర ఉద్దేశం.

**తెలుగు సాహిత్యంలో మొట్టమొదటి ధిక్కారం :**

11 వ శతాబ్దం వరకు తెలుగు సాహిత్యం మార్గపద్ధతిలో సాగింది. "మార్గ" అంటే సంప్రదాయ కవిత్వమని దానికి కొన్ని నియమ నిబంధనలున్నాయని మనకు తెలుసు. గణాలు, యతులు, ప్రాసలు మొదలైన పద్ధతిలో సాగింది. ఆ సాహిత్యం వైభవంగా కొనసాగిన తరుణంలో అదంతా దాదాపుగా కాల్పనిక కవిత్వం లేదా కాల్పనిక సాహిత్యమే. కానీ, 12వ శతాబ్దంలో పాల్కురికి సోమన ఆ సంప్రదాయాన్ని బద్దలు చేశాడు.

సాహితీ విమర్శకుల అభిప్రాయం ప్రకారం సోమన మొట్టమొదటగా ద్విపద ఛందస్సును ప్రవేశపెట్టాడు. పద్యం సులువుగా చదువుకోవడానికి వీలుగా ఉండడమే కాక, రాజుల నుంచి ప్రజలు కవితా వస్తువులుగా మారారు. అప్పటివరకు పురాణ పాత్రలే కేంద్రంగా ఉన్న సాహిత్య వస్తువునుంచి ప్రాంతీయంగా పేరు పొందిన ప్రముఖులు ముఖ్య పాత్రలయ్యారు. అట్లా వచ్చిందే బసవపురాణం. అందులో అప్పటి సామాజిక ఆర్థిక రాజకీయ పరిస్థితులు కనిపిస్తాయి. అట్లా ఒక తిరుగుబాటుగా వచ్చిన కవిత్వాన్ని ఆ యుగాన్ని శివకవి యుగంగా చెప్పుకున్నాం. బసవేశ్వరుడు, మల్లికార్జున పండితారాధ్యుడు శైవ సంస్కృతిని వ్యాపింపజేసే ప్రధానపాత్రలు. అట్లా ఛందస్సులోనూ, కవితా వస్తువులోను పాతపద్ధతిని ధిక్కరించింది ఆ సాహిత్యం.

15వ శతాబ్దంలో శతకాలు, కీర్తనలు బాగా వ్యాపించాయి. అందులో చెప్పుకోదగ్గవారు అన్నమాచార్య. దాదాపు 32,000 వరకు కీర్తనలు రచించారు. సామాన్య ప్రజలు ఈ కీర్తనల వల్ల దేవునికి చాలా దగ్గరైనట్టు భావించారు. తిరుమల కొండలు అన్నమయ్య కీర్తనలతో ప్రతిధ్వనించేవట. "బ్రహ్మమొక్కటే పరబ్రహ్మమొక్కటే", "ఏ కులజుడైననేమి" వంటి కీర్తనలు సంప్రదాయాలను, వ్యవస్థను ప్రశ్నించాయి, ధిక్కరించాయి.

ఇక వేమన శతకాలైతే మొత్తంగా ఈ సమాజంలోని ప్రతి విషయాన్ని ప్రశ్నించాయి. అవసరమైన సందర్భంలో పాలకులను ధిక్కార స్వరంతో ప్రశ్నించాయి.

సాళువ నరసింగరాయలు అన్నమాచార్యులును పిలిచి తన గురించి రాయమన్నాడని కానీ .. "నరహరి కీర్తన నానిన జిహ్వ ఒరుల నుతింపబోదు" అంటూ సమాధానమిచ్చిన ఉదాహరణ లున్నాయి.

15వ శతాబ్దికి చెందిన పోతన, ప్రత్యక్షంగానే రాజులను ధిక్కరించాడు. ఆయన తన భాగవతాన్ని రామునికి అంకితమిస్తూ "ఇమ్మనుజేశ్వరాధములకిచ్చి నిన్ను అమ్మను భారతీ" అంటూ .. "నిజదార సుతాదుల పోషణార్థమున్ హాలికునైననేమి" అంటాడు.

BHAVAVEENA
Vol. 18, Issue. 11, November 2021
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావ వీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

# సార్వత్రిక విద్య – బోధన సామగ్రి ప్రత్యేకత

– డా. ఎన్. రజని

సంప్రదాయ విశ్వవిద్యాలయాలకు, మన విశ్వవిద్యాలయానికి ముఖ్యంగా సార్వత్రిక విశ్వవిద్యాలయానికి, ఇతర విశ్వవిద్యాలయాలకు మౌలికంగా ఉన్న తేడాను తెలుసుకోవడం అవసరం. ముఖ్యంగా మనం ఇప్పుడున్న పరిస్థితిలో అది మరింత ముఖ్యమని నా అభిప్రాయం.

ఒక విద్యార్థిగా ఏ కళాశాలలో చేరిన విద్యార్థి అయినా పుస్తకం చదువుకొని, ఉపాధ్యాయుల ప్రసంగాలు విని, తాను తన జ్ఞానాన్ని పెంపొందించుకుంటాడు.

ఒకటో తరగతి నుంచి స్నాతకోత్తర విద్య వరకు ఎవరైనా చేయవలసింది అదే. అయితే ఈ చదువులో భాగంగా ఒక కోర్సు, కోర్సు తయారీ, పాఠ్యాంశాలు, పాఠ్యాంశాల నిర్మాణం ఇవన్నీ తయారుచేసే క్రమం ఒకటి ఉంటుంది. ముఖ్యంగా ఈ అంశాలను సార్వత్రిక విద్యాబోధకులు, సార్వత్రిక విశ్వవిద్యాలయ బోధనా సిబ్బంది తప్పనిసరిగా తెలుసుకోవాలి. ఇతర విశ్వవిద్యాలయాల వారు, సిలబస్ కమిటీలో నిర్ణయించిన ప్రకారంగా పుస్తకం ముద్రిస్తారు. ఆ పుస్తకాన్ని తీసుకొని, దానికి ఇతరంగా రిఫరెన్సులు వంటివి ఇస్తూ క్లాసులో (తరగతిగది) బోధన చేస్తారు. ఇది మనందరికీ తెలిసిన విషయమే. కానీ, సార్వత్రిక విద్యను బోధించే అధ్యాపకులకు మరింత గురుతర బాధ్యత ఉంది. అదేమిటంటే పుస్తకాల తయారీ, రూపకల్పన, ముద్రణ ... ఈ అన్ని దశలలోను ఉపాధ్యాయుల ప్రత్యక్షహస్తం ఉంటుంది. ప్రత్యక్షంగా పాల్గొంటారు. ఇతర విశ్వవిద్యాలయాల లాగా కాకుండా పాఠాలు నిర్ణయించడంతో మొదలుకొని, పాఠాలు తెప్పించుకోవడం, వాటిని మన స్వీయ అభ్యసనపద్ధతిలో ఉన్నాయా లేవా చూసుకొని, వాటిని దానికి అనుగుణంగా రఫ్ (చిత్తు) ప్రతిని తయారుచేసుకోవడం, దానిని డిటిపికి ఇవ్వడం, ఆ తర్వాత ప్రూఫ్‌లు సరిదిద్దడం, పుస్తకానికి ముందుమాట, కవర్‌పేజీ, పుస్తకం మోడల్ తయారుచేయడం. ఆ తర్వాత ప్రింట్‌కి ఇవ్వడం ... ఈ అన్ని కార్యక్రమాలలో టీచర్ ఖచ్చితంగా (Involve) దానిలో తాను భాగం అవ్వాల్సి, భాగాన్ని పొందవలసి ఉంటుంది. అంటే, మనం అప్పటికే తయారుగా ఉన్న ఆహారాన్ని తినడానికి వెళ్లడం కాదు. మనమే మన ఆహారాన్ని తయారుచేసుకోవాలి. దానిలో ఉప్పు, కారం, పసుపు వంటి సామగ్రి సరిపోయిందా చూసుకోవాలి. మనమే తినాలి. అంటే అర్థం మనమే తయారుచేసుకున్న పదార్థపురుచి ఎట్లా వచ్చిందో ఆ బాధ్యత కూడా మనమే వహించాలి. అందువల్ల మనం పుస్తకం తయారీ పనిని చాలా జాగ్రత్తగా, జాగరూకతతో చేయవలసి ఉంటుంది. అయితే, మనం ఇంత కష్టపడి తయారుచేస్తున్న పుస్తకాలు విషయపరగా బాగున్నాయా, భాష బాగుందా, అర్థమయ్యే పద్ధతిలో ఉందా కూడా తెలుసుకోవాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదే.

ప్రస్తుతం తెలుగు పుస్తకం తయారీలో ఉన్న సాదక బాదకాలను, ముఖ్యాంశాలను తెలుసుకునే ప్రయత్నం చేద్దాం. ముఖ్యంగా తెలుగు పుస్తకం తయారుచేసే క్రమంలో చేకూరి రామారావు, బూదరాజు రాధాకృష్ణ, కేతవరపు రామకోటి శాస్త్రి, కేతు విశ్వనాథరెడ్డి, కెయెస్ రమణ, వసునందన్ వంటి ఎంతో మంది తీవ్ర మేధో మథనం చేసి ఈ పుస్తకాలను రూపొందించారు. వారు వేసిన బాటలోనే ప్రయాణిస్తూ, మధ్యలో ఏవైనా కాలాను గుణమైన మార్పులు చేసుకుంటూ ముందుకు సాగుతుంది నేటి తెలుగుశాఖ.

వాళ్ళు తయారుచేసిన పద్ధతిని, అంశాలను ప్రతిపాదించిన పద్ధతిని ఒకసారి తెలుసుకుందాం.

మన తెలుగు పుస్తకం రూపొందించేటప్పుడు మొదట సమాజానికీ, భాషకూ ఉన్న సంబంధాన్ని గుర్తించారు

BHAVAVEENA
Vol. 19, Issue. 1, January (2) 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావ వీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

# అభ్యుదయ కవితావేత్తగా కుందుర్తి

- డా. ఎన్. రజని, తెలుగుశాఖ, డా.బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం

కుందుర్తి ఆంజనేయులు వచన కవిత్వం చాలా సరళంగా, స్పష్టంగా, సూటిగా ఉండాలని కోరుకున్న అభ్యుదయ వచనకవి. కలం కత్తిలాగా పదునైనదే, కత్తి కన్నా పదునైనది అన్న సత్యాన్ని సాహిత్య కృషి ద్వారా నిర్ద్వంద్వంగా రుజువు చేసిన కవి కుందుర్తి.

కుందుర్తి పేరు వినగానే 'నయాగరా జలపాతం', 'తెలంగాణ ఉద్యమం' రెండు స్ఫురిస్తాయి. నిజంగానే వారి కవిత్వం నయాగరా జలపాతం వలె నిరంతర ప్రవాహ స్వభావము తెలంగాణ ఉద్యమస్ఫూర్తి కలిగినవే అని స్పష్టమవుతుంది.

కుందుర్తి తాను ఎప్పుడూ కవిత్వంలో నూతనత్వాన్ని, చలనస్వభావం కలిగిన అభ్యుదయాన్ని కోరుకున్నారు. నిజానికి ఈ పత్రం రాసేముందు కొన్ని కవితలను విద్యార్థులకు పాఠం రాసే ఉద్దేశంతో చదివినవేతప్ప, ఒక పరిశోధక విద్యార్థిగా చదవలేదు. అయితే ఇప్పుడు ఈ సదస్సుకోసం ఆయన రచనలను, వ్యాసాలను చదువుతున్నప్పుడు ఎంతగా అభ్యుదయాన్ని కోరుకున్నాడో, ఎంతగా అభ్యుదయవాదంతో మమేకమయ్యాడో అర్థమయింది. వచనకవితా పితామహుడే కాదు. అభ్యుదయ వచన కవితా పితామహుడని పిలుచుకోవచ్చు అని అనిపించింది.

కుందుర్తి ప్రజాజీవితంలో అభ్యుదయాన్ని కాంక్షించాడు. సాహిత్యం ద్వారా, ముఖ్యంగా కవిత్వము, రచనల ద్వారా అభ్యుదయ భావాలను వెలువరించాడు. ఆలోచనలోనూ, ఆచరణలోనూ అభ్యుదయ శీలి కుందుర్తి. మనం ఇంతకుముందే చెప్పుకున్నట్టుగా నూతనత్వాన్ని ఎట్లా కోరుకున్నాడో కుందుర్తి మాటల్లోనే విందాం.

ఇప్పుడు సృష్టించిన కొత్త మరొక శతాబ్దం తర్వాత నిలువలేక అప్పటికి వచ్చిన కొత్తకు తట్టుకోలేక కాలగర్భంలో కలిసిపోయినా నాకు సమ్మతమే. కానీ ఇప్పుడు కొత్తను సృష్టించ యత్నించడం మాత్రం ముమ్మాటికీ గొప్పే. చెప్పినదే చెప్పడం కంటే కొత్తగా చెప్పడం మేలు అంటారు.

వీరేశలింగం, గిడుగు, గురజాడలు అభ్యుదయ మార్గాన్ని స్థిరపరిచారని, జాషువా సమకాలీన పరిస్థితులను చుట్టూ ఉన్న సమాజాన్ని నిశితంగా గమనిస్తూ అభ్యుదయ కవిత్వానికి తొలిబీజాలు నాటిన ప్రజాకవి అని చెప్తారు. అభ్యుదయ యుగ ప్రారంభానికి ఇదంతా పూర్వరంగంగా ఉపయోగపడిందని అభిప్రాయపడతారు కుందుర్తి.

తాను చదువుతున్న చదివిన తెలుసుకున్న ప్రతి రచయితనూ నూతన దృష్టికోణంతో, అభ్యుదయ దృక్పథంతో పరిశీలించారనే విషయం అర్థమవుతుంది.

అభ్యుదయ మార్గంలో పయనించి విప్లవం దాకా ఒక ప్రభంజనంలా వచ్చిన శ్రీశ్రీ గురించి శ్రీశ్రీ కవిత్వంతో ఎట్లా అభ్యుదయ మార్గానికి బాట వేశాడో, అప్పటిదాకా ఉన్న కవిత్వాలను, కవులను శ్రీశ్రీ ఎట్లా ప్రభావితం చేశాడో, ఒక ఆరాధనతో, ఇష్టంతో, అభ్యుదయ మార్గం పట్ల ఎనలేని విశ్వాసంతో తన అభిప్రాయాలను ఇట్లా ప్రకటిస్తాడు. కాల్పనికోద్యమ మార్గంలో పయనిస్తున్న కవుల్నీ, ప్రజల్నీ ఎలుగెత్తి కేకేసి 'ఆగండ్రా' అన్నాడు. అతడు ముందే జాగ్రత్తపడి తెచ్చుకున్నాడు కాబోలు పంట్లాం జేబులోనుండి తీసి ఎర్రజెండా చూపించాడు. అంతటితో కాల్పనికోద్యమం అనే రైలు ఆగిపోయింది. అభ్యుదయ మహాప్రస్థానం ఆరంభమైంది అంటూ శ్రీశ్రీ పట్ల,అభ్యుదయం పట్ల తనకున్న అభిమానాన్ని చాటుకుంటారు.

అభ్యుదయ మార్గం పట్ల తనకున్న ఇష్టాన్ని, శ్రీశ్రీ పట్ల తనకున్న అభిమానాన్ని కలిపి, శ్రీశ్రీ కవితాతత్త్వమే

# పునాస వరుస


I. వ్యాసాలు

1. తొలి తెలుగు మహిళా రచయిత్రి పోతం జానకమ్మ - కాత్యాయనీ విద్మహే - 3
2. **తొలితరం కథా రచయితల స్త్రీ పాత్రలు - వికాసం** - డా.ఎన్.రజని -20
3. జానపదగేయం - స్త్రీ మనోచిత్రణ - డా. శారదా హన్మాండ్లు - 26
4. ముదిగంటి సుజాతారెడ్డి కథలు - స్త్రీదృక్కోణం - ఉప్పల పద్మ - 29
5. తెలంగాణ మహిళా పరిశోధకులు - నేపథ్యం - డా.వి.త్రివేణి - 33
6. బాలసాహిత్య నేస్తాలు - డా.సిరి - 49

II. కథలు

1. నాలుకతో హత్య - కోట్ల వనజాత - 55
2. సూసైడ్ నోట్ - బండారు విజయ - 61
3. ఉత్కలాడింది - గంధం విజయలక్ష్మి - 68
4. యిసుర్రాయి - డా.వాణి దేవులపల్లి - 70

III. కవితలు

1. ఎడారి పచ్చికలమ్ - జూపాక సుభద్ర - 73
2. నాకు చీరంటే..! - నాంపల్లి సుజాత - 75
3. ఆదిమానవి - మెర్సీ మార్గరెట్ - 76
4. కుట్రలను కనుగొనండి..! - షాజహానా - 77
5. ప్రేమ సౌందర్యం - జ్వలిత - 78
6. కాల్పనిక జగత్తు - అరుణ నారదభట్ల - 79
7. నువ్వూ నేనూ సమానమెట్లయితం - సొన్నాయిల కృష్ణవేణి - 80
8. నక్షత్రశాల - సి. హెచ్ ఉషారాణి - 81

IV. సమీక్షలు

1. ఝోళి కథల్లో మహిళాసాధికారత - దేవకి తిరునగరి - 82
2. తెలంగాణ కావ్య పరిమళాలు - కె.సునంద - 90
3. కపిలవాయి లింగమూర్తి సాహితీ మూర్తిత్వం - కె.ఎస్.నందిని - 92

- జీవన రేఖ

తొలితరం తెలంగాణ రచయిత్రి నందగిరి ఇందిరాదేవి - అంజలి - 95



# తొలితరం కథా రచయితల స్త్రీ పాత్రలు - వికాసం

- డా.ఎన్.రజని
9010501030

గురజాడ అప్పారావు నుంచి నేటి వరకూ స్త్రీల సమస్యలను చిత్రించే కథా రచయితలు, నవలా రచయితలు ఎంతోమంది ఉన్నారు. అయితే, వర్తమాన సాహిత్యంలో ముఖ్యంగా తొలితరం కథా సాహిత్యంలో ఆ సందర్భాన్ని వెతకడం చాలా ముఖ్యం. ఆ సాహిత్యాన్ని స్త్రీ జీవిత పరిధిలో అధ్యయనం చేయడం, పునర్మూల్యాంకనం చేయడం అత్యవసరం. మూల్యాంకనం కన్నా పునర్మూల్యాంకనం కష్టమైన పని అంటారు రాచపాళెం చంద్రశేఖర్‌రెడ్డి.

ప్రస్తుత పరిస్థితిలో తొలితరం కథలను పునర్మూల్యాంకనం చేయడం వల్ల స్త్రీల దృష్టి కోణంలో సాహిత్యాన్ని ఆనాడే రచించారనే విషయం తెలవడం ఒక అంశమైతే, ఆ రచనల పునాది నుంచి నేటి స్త్రీవాదం దాకా ఒక చర్చ అధ్యయనం వల్ల, వికాసాన్ని అంచనా వేయగలుగుతాము. అప్పటి స్త్రీల సమస్యలను, ఇప్పటి స్త్రీల సమస్యలను బేరీజు వేయగలుగుతాము. సమస్యల విస్తృతి ఏ కోణంలో ఉందో చూడగలుగుతాము.

దాదాపు అన్ని భారతీయ భాషల్లో అధునిక సాహిత్యం స్త్రీ ప్రాధాన్యంగానే మొదలయింది. రచయితలు బాధలకు గురవుతున్న వాళ్ళ పక్షం వహించడం ఆధునిక సాహిత్యం పుట్టుకలోనే ఉంది. ఆధునిక సాహిత్యం పుట్టుకలో మరొక లక్షణం కూడా ఉంది. రచయితలు తమకు అనుభవం ఉన్న జీవితంలోంచే సాహిత్య వస్తువును గ్రహిస్తారు. “ఆడవాళ్ళ కష్ట సుఖాలు మగవాళ్ళకు అర్థం కావు.’ అని శ్రీపాద సుబ్రహ్మణ్య శాస్త్రి ‘తల్లి ప్రాణం’ కథలో చెప్పారు. అట్లానే ఎవరు రాసినా నిజంగా అసలు సమస్య పట్టుకోలేక పోవచ్చేమో, కానీ అస్సలు గుర్తించకుండా ఉన్నవాళ్ళ కన్నా గుర్తించిన వాళ్ళ కృషిని పాఠకులు గుర్తించాలి కదా, సమాజం గుర్తించాలి. కదా.. అందుకే ఇరవయ్యో శతాబ్ది ప్రథమార్థంలో తెలుగు కథకులు నిర్వహించిన సామాజిక పాత్రను గుర్తించాల్సిన అవసరం మనందరిదీ..

42

# తెలంగాణ అస్తిత్వ సృజన

ఇతర వ్యాసాలు

**డా. ఎన్. రజని**

# TELANGANA ASTITVA SRJANA

Other Essays

**Dr. N. Rajani**

ప్రథమ ముద్రణ : మార్చి 2020
కాపీరైట్ : రచయిత
ISBN : 978-93-5396-543-3

**వెల : రూ. 200**

లే అవుట్, డిజైన్ : సి. రాజశేఖర్, హైదరాబాద్
ముఖచిత్రం : ఎస్. ప్రశాంత్ కుమార్, హైదరాబాద్

ప్రతులకు :
డా. ఎన్. రజని
266/2RT, అరుణ నిలయం,
సైదాబాద్ కాలనీ,
హైదరాబాద్ - 500 059.
ఫోన్: 9010501030

ఇతర ప్రముఖ పుస్తక కేంద్రాలు

ముద్రణ : సూర్య గ్రాఫిక్స్, జవహర్‌నగర్, గాంధీనగర్, హైదరాబాద్

978 - 93 - 5396 - 543 - 3

# విషయ సూచిక


| | | |
|---|---|---|
| | సాహిత్య విమర్శకు ఒక వాగ్దానం - ఎన్. వేణుగోపాల్ | 7 |
| | ముందుమాట | 13 |
| 1. | సమ్మక్క - సారక్క - చారిత్రక అవసరం | 17 |
| 2. | గోలకొండ కవుల సంచిక - తెలంగాణ అస్తిత్వం | 23 |
| 3. | ఆంధ్ర మహాసభ - ఒక విశ్లేషణ | 33 |
| 4. | తెలంగాణ ఉద్యమం - సాహిత్యం | 39 |
| 5. | తెలంగాణ స్త్రీల కవిత్వం - అభ్యుదయ విప్లవ ధోరణులు | 49 |
| 6. | తెలంగాణ స్త్రీల కథా సాహిత్యం | 61 |
| 7. | దాశరథి - అగ్నిధార, ఒక పరిశీలన | 70 |
| 8. | నా గొడవ - ఒక పరిశీలన | 77 |
| 9. | పొట్లపల్లి రామారావు కథలు - ఒక విశ్లేషణ | 84 |
| 10. | కవిత నా చిరునామా - సినారె కవితా దృక్పథం | 100 |
| 11. | ఎస్వీ ఆలోచనా ధార - ఆలోచనాత్మకం | 121 |
| 12. | గురజాడ - భిన్న పార్శ్వాలు | 127 |
| 13. | కొడవటిగంటి కుటుంబరావు గల్పికలు - సామాజిక సమస్యలు | 132 |

14. వేయి పడగలు - మానవ సంబంధాలు 136

15. సంగెం లక్ష్మీబాయమ్మ 140

16. చేకూరి రామారావు (చేరా) 149

17. ప్రాంతీయ అస్తిత్వవాదం - మాండలికాలు 152

18. దళిత కవిత్వం - ఐక్యత 159

19. ఆధునిక సాహిత్యం - విభిన్న కోణాలు 167

20. ప్రపంచీకరణ నేపథ్యంలో కథ 174

# పదో తరగతి

## తెలుగు వాచకం

### ముఖ్యసలహాదారు

**శ్రీమతి చిత్రా రామచంద్రన్**, ఐ.ఎ.ఎస్.,
ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, విద్యాశాఖ, తెలంగాణ.

### సంపాదకమండలి

**డా॥ బన్న అయిలయ్య**, ప్రధానాచార్యులు, ఆర్ట్స్ మరియు సైన్సు కళాశాల, వరంగల్.

**డా॥ దహగాం సాంబమూర్తి**, విశ్రాంత ప్రధానాచార్యులు, ఉపాధ్యాయ విద్యా కళాశాల, వరంగల్.

**డా॥ ఎన్. రజని**, తెలుగు విభాగాధిపతి, బి.ఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం, హైదరాబాద్.

**డా॥ ఎస్. రఘు**, అసిస్టెంట్ ప్రొఫెసర్, ఉస్మానియా విశ్వవిద్యాలయం, హైదరాబాద్.

**శ్రీ దేశపతి శ్రీనివాస్**, ప్రత్యేక అధికారి, ముఖ్యమంత్రి కార్యాలయం, హైదరాబాద్, తెలంగాణ.

**శ్రీ సువర్ణ వినాయక్**, కో-ఆర్డినేటర్, తెలుగు, రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ, హైదరాబాద్, తెలంగాణ.

**చిత్రాలు : శ్రీ కూరెళ్ల శ్రీనివాస్**, ప్రధానోపాధ్యాయుడు, జి.ప.ఉ.పా. వెంకటేశ్వరనగర్, నల్లగొండ జిల్లా.

### సమన్వయం, సహకారం

**శ్రీ ఎస్.వెంకటేశ్వర శర్మ**
పూర్వ సంచాలకులు,
పాఠ్యపుస్తక ముద్రణాలయం,
తెలంగాణ, హైదరాబాద్.

**శ్రీ మారసాని సోమిరెడ్డి**,
సంయుక్త సంచాలకులు,
సార్వత్రిక విద్యాపీఠం,
తెలంగాణ, హైదరాబాద్.

**శ్రీ బోయినపల్లి వెంకటేశ్వరరావు**,
స్టేట్ కో-ఆర్డినేటరు,
సార్వత్రిక విద్యాపీఠం,
తెలంగాణ, హైదరాబాద్.

### పాఠ్యపుస్తక ప్రచురణ సమితి

**శ్రీమతి ఎ.శ్రీ దేవసేన**, ఐ.ఎ.ఎస్.,
సంచాలకులు,
పాఠశాల విద్యాశాఖ,
తెలంగాణ, హైదరాబాద్.

**శ్రీ పి.వి.శ్రీహరి**
సంచాలకులు,
సార్వత్రిక విద్యాపీఠం,
తెలంగాణ, హైదరాబాద్.

**శ్రీ ఎ.కృష్ణారావు**,
సంచాలకులు,
పాఠ్యపుస్తక ముద్రణాలయం
తెలంగాణ, హైదరాబాద్.

**ప్రచురణ**
సార్వత్రిక విద్యాపీఠం,
తెలంగాణ, హైదరాబాదు